www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 4 జులై 2025
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

సొసైటీ భూములను పరిశీలించిన ఆర్‌డిఒ

వివరాలు తెలుసుకుంటున్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి- మామిడికుదురు
పెదపట్నంలంకలో కోర్టు వివాదంలో ఉన్న సొసైటీ భూములను అమలాపురం ఆర్‌డిఒ కె. మాధవి గురువారం పరిశీలించారు. ఇందులో 6.50 ఎకరాలు భూమి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు ప్రతిపాదించగా సొసైటీ సభ్యులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు వివాదములో ఉన్న భూములను ఆర్‌డిఒ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు గ్రామంలో వరద ప్రభావం పై సమీక్షించారు పాశర్లపూడిలో వాడబోది మీడియం డ్రెయిన్ నుంచి వచ్చిన ఉప్పునీరు, ముంపు నీటి ప్రభావంతో కొబ్బరి చెట్లు, వరి పంట పాడైపోతుందన్న రైతులు ఫిర్యాదు మేరకు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆర్‌డిఒ వెంట డిటి శరణ్య, ఆర్‌ఐ ఇబ్రహీం, విఆర్ఒ, విఆర్ఎలు ఉన్నారు.

వరదొస్తే అన్నదాతకు గుండె కోత

- ప్రతిపాదనలు కార్యరూపం దాల్చేదెప్పటికో ?

ప్రజాశక్తి - మామిడికుదురు
గోదావరి నదిలోకి ఎర్రనీరు ప్రవేశిస్తే చాలు పి.గన్నవరం నియోజకవర్గంలో నదీ కోత తీవ్రమవుతుంది. పి.గన్నవరం నియోజకవర్గంను ఆనుకుని వశిష్ట, గౌతమి, వైనతేయ నదీ పాయల వెంబడి మామిడికుదురు, పి.గన్నవరం, అంబాజీపేట, అయినవిల్లి మండలాల పరిధిలో నది తీర గ్రామాలలో ఉన్న విలువైన కొబ్బరి తోటలు నది గర్భంలో కలిసిపోతున్నాయి. అరకొర నిధులతో రక్షణ చర్యలు తప్ప శాశ్వత పనులు చేపట్టకపోవడంపై ఆవేదన వ్యక్తమౌవుతోంది.ఒ క వైపు నిబంధనలకు విరుద్ధంగా మట్టి, ఇసుక అక్రమ తవ్వకాలు జరుగు తుండటంతో వరద ప్రవాహ వేగం దారిమళ్లి నేరుగా ఒడ్డును ఢీకొట్టడంతో నదీ కోత తీవ్రతరం అవుతుండటంతో లంక భూముల రక్షణ ప్రశ్నార్థకంగా మారుతోంది.

నివాసాలను సమీపిస్తున్న నది కోత

మామిడికుదురు మండల పరిధిలో అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి ఆలయానికి సమీపంలో అన్న స్నాన ఘట్టానికి ఇరువైపులా కోత పెరిగింది. నదీపాతం అక్కడ నివాస గృహాలను కూడా సమీపిస్తుండటంతో ఆందోళన చెందుతున్నారు. గడచిన వరదల్లో శ్రీ బాల బాలాజీ దేవస్థానం నకు చెందిన సుమారు ఎకరం కొబ్బరి తోట నదీగర్భంలో కలిసిపోయింది. పెదపట్నంలంక, బి.దొడ్డవరం సమీపంలో నదీ కోత శృతి మించి నివాస గృహాలను సమీపిస్తోంది. పాశర్లపూడి, బోడసకుర్రు మధ్య గోదావరి నదిపై రైల్వే బ్రిడ్జి, రోడ్డు బ్రిడ్జిలకు ఎగువన బి.దొడ్డవరం, వాకలగరువు, తొండవరం లలో నదీ కోత శృతి మించి గడచిన వరదల్లో అనేక నివాస గృహాలు కోతకు గురై నదీ గర్భంలో కలిసిపోయాయి. వైనతేయ వారధికి దిగువన చింతల మెరక వైపు కబళిస్తున్న కోత ముప్పుగా మారే పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటి నది లోని ఎక్కువగా ఉండటంతో కోత మరింత శృతి మించి పాశర్లపూడి శివారు శ్రీరామ్‌పేటకు ముప్పు పొంచి ఉందని ఆ ప్రాంత వాసులు ఆందోళన చెందుతున్నారు.

నేతలు కృషి చేస్తే కార్యాచరణ అమలు

1986 ఆగస్టులో వచ్చిన వరదలు వణికించాయి. అప్పట్లో ధవళేశ్వరం బ్యారేజీ నుంచి సముద్రంలోకి 36 లక్షల క్యూసెక్కుల నీటిని విడిచిపెట్టారు. అంతటి ఉధృతితో నదీ కోత మరింత పెరిగిపోయింది. అప్పటి నుంచి ప్రతీ యేటా వరదల సమయంలో కోత శృతి మించుతోంది. జాతీయ విపత్తుల నిధి నుంచి నిధులు మంజూరైతేనే పూర్తిస్థాయి రక్షణ చర్యలు చేపట్టేందుకు వీలవుతుంది. ఈ దిశగా అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, పి.గన్నవరం ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ కృషి చేయాల్సిన అవసరం ఉంది.

పాశర్లపూడి పల్లపు పాలెం వద్ద దెబ్బతిన్న రివిట్‌మెంట్

శాశ్వత రక్షణ పనులు చేపట్టాలి

అప్పనపల్లి, పెదపట్నంలంక మధ్య రక్షణ పనులకు రూ.54 కోట్లు చింతల మెరకలో రక్షణ పనులకు రూ. 20 కోట్లు వ్యయం అయ్యే ప్రతిపాదనలు 2023 జులైలో ఆమోదానికి పంపించారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో నిధులు ఇవ్వకపోవడంతో ఆశించిన ప్రయోజనం దక్కలేదు. కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టి తీరానికి శాశ్వత రక్షణ పనులు సాకారమయ్యేలా చర్యలు చేపట్టాలని విన్నవిస్తున్నారు.

నియోజకవర్గంలో నదీ కోత ప్రాంతాలు ఇవే

పి.గన్నవరం మండలంలో బూరుగులంక,ఉడిమూడి లంక,వై.కొత్తపల్లి, కె.ఏనుగుపల్లి, మానేపల్లి, నాగులంక, అయినవిల్లి మండల పరిధిలో ముక్తేశ్వరం కాజేవ్, వీరవల్లి పాలెం, కొండుకుదురులంక, పొట్టిలంక, అంబాజీపేట మండల పరిధిలో తొండవరం, వాకలగరువు గ్రామాల ప్రాంతాల్లో ఇలా అనేక చోట్ల నదీ కోత తీవ్రంగా ఉంది.

అసెంబ్లీ దృష్టికి తీసుకు వెళతాను

నదీ తీర గ్రామాలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గంలో నదీ కోత నివారణకు గ్రోయిన్‌లు, రివిట్మెంట్లు నిర్మాణం, నిధుల మంజూరుకై అసెంబ్లీ దృష్టికి తీసుకువెళతాను. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను.
-గిడ్డి సత్యనారాయణ, ఎంఎల్ఎ, పి.గన్నవరం

బి.దొడ్డవరంలో శృతిమించుతున్న నదీ కోత

కొబ్బరితోట నదీ గర్భంలో కలిసిపోయింది

బి.దొడ్డవరంలో అరెకరం సుమారు 50సెంట్ల కొబ్బరితోట నదీ గర్భంలో కలిసి పోవడంతో జీవనోపాధి కోల్పోయాను. రివిట్ మెంట్ ఇరువైపులా నదీకోత శృతి మించి నివాస గృహాలను సమీపిస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.
-గెద్దం రవిబాబు, స్థానికులు, బి.దొడ్డవరం

లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - ముమ్మిడివరం
కార్మిక హక్కులను కాలరాసే విధంగా ఉన్న లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని ముమ్మిడివరం నగర పంచాయతీ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మెకు సంఘం పూర్తి మద్దతునిస్తుందని మండల సిఐటియు అధ్యక్షుడు నిమ్మకాయల వెంకటేష్ పేర్కొన్నారు. దీనిలో భాగంగా గురువారం కమీషనర్ ఛాంబర్ నందు కమీషనర్ రవి వర్మ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి గతంలో 17 రోజుల సమ్మె కాలంలో ప్రభుత్వం హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చినా నేటికి జిఒ విడుదల చేయకపోవడం అన్యాయమని అన్నారు. సమ్మె నోటీసులు ఇచ్చిన వారిలో వనచర్ల విజయ కుమార్, బుంగ కుమార స్వామి, కాకి రాంబాబు, బొమ్మి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న కార్మికులు

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం
వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ ఆదేశించారు. కమిషనర్ చాంబర్ నందు గురువారం సచివాలయం అడ్మిన్స్, శానిటరీ సెక్రటరీలు, విఆర్ఒలు, వార్డు ప్లానింగ్ సెక్రటరీలతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో ఆయన మాట్లాడు వర్షాలకు దృష్టిలో ఉంచుకుని అన్ని వార్డులలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు శానిటేషన్ చర్యలు చేపట్టాలని, బ్లీచింగ్, పినాయిల్ విరివిగా స్ప్రే చేయాలని సూచించారు.అ లాగే ఇంటి, ఖాళీ స్థలాల పన్నులతో పాటు కుళాయి పన్నులను నూరు శాతం వసూళ్లు చేసేవిధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు.న గర పంచాయతీ లో ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా అక్రమ కట్టడాలు, ఆక్రమణలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సచివాలయ సిబ్బంది,నగర పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం
సోషల్ మీడియా పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ట్రైనర్ డిఎస్‌పి ప్రదీప్తి అన్నారు. కపిలేశ్వరపురం మండల పరిధి అంగర శ్రీ సిద్ధార్థ జూనియర్ కాలేజీలో గురువారం ప్రభుత్వ ప్రవేశపెట్టిన శక్తి యాప్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. మండపేట రూరల్ సిఐ దొరరాజు, ఎస్ఐ హరీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో డిఎస్‌పి ప్రదీప్తి విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలు చట్టాలపై వివరించారు. ప్రతి విద్యార్థి తమ మొబైల్లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సమస్య తలెత్తినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సోషల్ మీడియా మాధ్యమాలో అవసరమైన సమాచారాన్ని పోస్ట్ చేయడం ప్రమాదకరమన్నారు. సైబర్ నేరాలు పాల్పడుతున్న వారిపట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. కార్యక్రమంలో శ్రీ సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ వాక పరమేశ్వరరావు, కరస్పాండెంట్ బి.రాజా, ఛైర్మన్ డాక్టర్ వి.శేఖర్, ప్రిన్సిపల్ రమణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ట్రైనీ డిఎస్‌పి ప్రదీప్తి

డెంగీపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం
డెంగీ వ్యతిరేక మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలో పలుచోట్ల వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డెంగీ అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగీ తదితర జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యసిబ్బంది ప్రజలకు వివరించారు.

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర పిహెచ్‌సి పరిధిలోని తాతపూడి, కపిలేశ్వరపురం గ్రామాల్లో గురువారం అంగర పిహెచ్‌సి ఆధ్వర్యంలో డెంగీ వ్యాధిపై అవగాహనా సదస్సు నిర్వహించారు. జాతీయ డెంగీ మాసోత్సవాల్లో భాగంగా ఎంపిహెచ్ఇ జె.మల్లికార్జునుడు మాట్లాడుతూ డెంగీ లక్షణాలు, నిర్మూలన చర్యలపై అవగాహన కల్పించారు. దోమల వ్యాప్తి తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాధి నిర్ధారణ, వాటి లక్షణాలు, చేపట్టవలసిన పద్ధతులను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యర్రా వీరన్నబాబు, ఎంపిటిసి సభ్యులు అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు, గ్రామ కార్యదర్శి ఆర్ మోహన్, ఎంపిహెచ్ఇ జె.మల్లికార్జునుడు, ఎంపిహెచ్ ఎస్. నాని బాబు, ఎంపిహెచ్ఎ వెంకటేశ్వర్లు, సచివాలయ ఉద్యోగులు, ఎఎన్ఎంలు, ఆశాలు, పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో మాట్లాడుతున్న ఎంపిహెచ్ఇ మల్లికార్జునుడు

ఎంపిడిఒకు ఘన సన్మానం

ప్రజాశక్తి - రామచంద్రపురం
నియోజక వర్గ యోగాంధ్ర కార్యక్రమ నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎంపిడిఒ కె. పద్మ జ్యోతిని హసన్ బాద గ్రామసర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం ఎంపిడిఒ గ్రామస్తులకు పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించారు. గ్రామాభివృద్ధి కొరకు ఉత్సాహంగా పనిచేస్తూన్నారని సర్పంచ్‌ను అభినందించారు. గ్రామస్తులచే సర్పంచ్, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర, వికసిత భారత్ 47 ప్రతిజ్ఞ చేయించారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలన గురించి పాలకులకు అభినందనలు తెలుపుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి బ్రోచర్లను గ్రామస్తులకు అందజేశారు. అనంతరం ఎంపిడిఒ, సర్పంచ్, వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, పంచాయతీ, సచివాలయం, రెవెన్యూ సిబ్బంది, ఉప సర్పంచ్ నీలం భవాని, వార్డ్ సభ్యులు కొండాయపాలెపు వీరబాబు, చోడిశెట్టి పాండు రంగారావు, గ్రామ పెద్దలు చోడిశెట్టి భద్రరావు, బొల్లం సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ పద్మజ్యోతిని సన్మానిస్తున్న సర్పంచ్ తదితరులు

కాంట్రాక్టర్‌పై అంగన్‌వాడీల ఆగ్రహం

ప్రజాశక్తి - రామచంద్రపురం
. అంగన్‌వాడీ కేంద్రాలకు రావాల్సిన స్టాకులను కాంట్రాక్టర్ రాత్రి సమయంలో దింపడం పట్ల అంగన్‌వాడీ వర్కర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్రపురం ప్రాజెక్ట్ పరిధిలో కోటిపల్లి 160వ సెంటర్ కు స్టాకు దింపిన పాలు జూన్ మొదటి వారం లో ఇవ్వవలసిందన్నారు. దీనిని జులై 1వ తేదీ రాత్రి 8:17 గంటలకు దింపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్టాక్ దింపడానికి వచ్చిన వారు మద్యం మత్తులో వుంటున్నారని అక్కడ ఉన్న స్థానికులు చెబుతున్నారని అన్నారు. గతంలో సిడిపిఒకు ఈ విషయాన్ని తెలిపినా పట్టించుకోని పరిస్థితి ఉందని అన్నారు. అంగన్‌వాడీలు రాత్రి సమయంలో స్టాకు దింపుకోవాలి అంటే చాల ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. ఈ సమస్య వెంటనే పరిష్కరించాలని కోరారు. లేకపోతే కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళతామని బలరాం తెలియజేశారు.

కార్టూ'నిజం'



ఆత్రేయపురంలో ముంపులో ఆకుమడులు

ముంపులో పంట పొలాలు

- ఆందోళనలో రైతులు
- నత్తనడకన సైఫాన్ నిర్మాణం

ప్రజాశక్తి - ఆత్రేయపురం
ఆత్రేయపురం, లొల్ల, వాడపల్లి, మెర్ల పాలెం గ్రామాల వరి పంట పొలాలు కొద్దిపాటి వర్షానికి ముంపునకు గురయ్యాయి. దీంతో రైతులు నష్టాల బారిన పడి అప్పుల పాలవుతున్నారు. దీంతో ముంపు సమస్యను పరిష్కరించేందుకు ముక్తేశ్వరం బ్యాంక్ కెనాల్ పై రూ.2.70 కోట్లతో లొల్ల, వాడపల్లి, గ్రామాల వద్ద ముక్తేశ్వరం కాలవలో సైఫాన్ నిర్మాణ పనులు వేసవిలో చేపట్టారు. ఈ పనులు నత్తనడకన చేయడం అధికారుల పర్యవేక్షణ లేక ముందుకు సాగ సాగలేదు.సైఫాన్ నిర్మాణ పనులు పూర్తయి ముంపు సమస్య తీరుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కాని కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు ముంపునకు గురై ఆకుమడులు నీటి లో నానుతున్నాయి. రైతులు కాలువల నీటిమట్టం తగ్గించి ముంపు నీటిని కాలంలోకి మళ్ళించాలని జలవనుల శాఖ అధికారులకు విన్నవించుకున్న వారు పట్టించుకోకపోవడంతో ఈ విషయాన్ని ఎంఎల్ఎ బండారు సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు.

ప్రభుత్వ విద్యా విధానాలపై నిరసన

కలెక్టరేట్ వరకు ప్రయివేటు విద్యాసంస్థల ర్యాలీ

ప్రజాశక్తి - అమలాపురం
ప్రభుత్వ విద్యా విధానాలను నిరసిస్తూ జిల్లా కలెక్టరేట్ వద్ద ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యం పెద్ద ఎత్తున నిరసన తెలియజేసింది. ఆర్‌టిఇ సెక్షన్ 12(1) (సి) అమలు విషయంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశాయి. అమలాపురం గడియార స్తంభం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చి విద్యాశాఖ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. అమలాపురం ప్రయివేటు స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయివేటు విద్యాసంస్థల అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీరామరాజు మాట్లాడుతూ ఆర్‌టిఇ సెక్షన్12 (1) (సి)ని న్యాయం బద్ధంగా అమలు చేయాలని విద్యాశాఖ అధికారులకు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవట్లేదన్నారు. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బంద్ పాటించినట్లు తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. అంతేకాదు అర్హులైన విద్యార్థులకు మాత్రమే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ సీటు విధానాన్ని అమలు చేయాలని కోరుతున్నారు. తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని విద్యా శాఖను కోరుతున్నట్లు తెలియజేశారు. అలాగే ప్రయివేటు పాఠశాలపై రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకతో వ్యవహరిస్తుందని, అడ్డదిడ్డమైన జిఒలను ఇస్తూ ప్రయివేటు విద్యా సంస్థలతో విద్యాశాఖ ఆడుకుంటుందని ఈ నేపథ్యంలో ఆ జిఒలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.12(1) సి పేరుతో పేద విద్యార్థులకు సీట్ల కేటాయింపులో సరైన విధివిధానాలను విద్యాశాఖ పాటించకుండా అడ్డదిడ్డంగా వ్యవహరిస్తుందని వాపోతున్నారు. ప్రభుత్వ ఉచిత సీట్ల కేటాయింపులకు తామ వ్యతిరేకం కాదని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఫీజు రీయింబర్స్‌మెంట్ సరైన సమయంలో రాకపోవడంతో ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను పక్కనపెట్టి తమకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదే విషయంపై డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. తమకు జరుగుతున్న అన్యాయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలంటూ కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ప్రయివేటు విద్యా సంస్థల అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, కార్యదర్శి రమేష్, కోశాధికారి ఎస్.ఎస్.శ్రీరామ సతీష్(హనుమాన్ స్కూల్), ఎ.కేశగిరి, బుజ్జి, సత్య శ్రీనివాస్,సతీష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల నిరసన

భీమనపల్లిలో పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం
భీమనపల్లి ఆయ కట్టులో వంట పొలాల్లోని ముంపు నీరు దిగక రైతులు ఏటా తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం మురుగు కాలువలోని పూడిక తొలగింపు పనులను సాగు నీటి సంఘం ఆధ్వర్యంలో చేపట్టారు. పూడిక తీత పనులను సాగు నీటి సంఘ డైరెక్టర్ మంచెం బాబి ప్రారంభించారు. మురుగు కాలువలోని పూడిక తొలగించడం ద్వారా రైతులకు ముంపు బెడద తప్పుతుందని నీటి సంఘం చైర్మన్ బాలాజీ తెలిపారు. పనులను సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, డైరెక్టర్లు ఆకేటి సత్తిబాబు,శ్రీను తదితరులు పర్యవేక్షించారు.

పూడికతీత పనులను ప్రారంభిస్తున్న నీటి సంఘ డైరెక్టర్ బాబి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - మండపేట
మండలం ఏడిద, కొత్తూరు,రోడ్డులో పెద్దమ్మ తల్లి గుడి వద్ద ఉన్న సబ్ స్టేషన్ లో మరమ్మతుల నిమిత్తం శుక్రవారం అంతరాయం ఏర్పడుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె రత్నాలరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని మండపేట బైపాస్ రోడ్డు, ఏడిద రోడ్డు, రాజీవ్ గృహకల్ప, సంఘం కాలనీ, విజయలక్ష్మి నగర్, మెహర్ బాబా ఆశ్రమం, తదితర చుట్టుపక్కల ప్రాంతాలలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తారన్నారు. **కాట్రేనికోన:** శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు చెయ్యేరు కాట్రేనికోన సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. చెట్లు కొమ్మలు, కొబ్బరి ఆకులు తొలగింపు, విద్యుత్తు లైన్లో మరమ్మతులు వంటి పనులు చేపడతారన్నారు. వినియోగదారులంతా, ఆక్వా రైతులు అందరూ గమనించి సహకరించాలని ఆయన సూచించారు.

చెక్కు అందజేస్తున్న మంత్రి సుభాష్

పేద విద్యార్థినికి రూ.20 వేల సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం
పేద విద్యార్థినికి రూ.20 వేలు సాయాన్ని గురువారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ అందజేశారు. ఫీజులు కట్టలేని పరిస్థితి.. నేను బాగా చదువుకొని ఉన్నత స్థితిలో స్థిరపడాలి నన్ను చదివించి ఆదుకోండి అంటూ గన్నవరం నియోజవర్గం అంబాజీపేట మండలం కొముడివారి లంకకు చెందిన సత్య యశ్వంతి మంత్రి సుభాష్ ను రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో కలిసి తన గోడు విన్నవించుకుంది. మంత్రి సుభాష్ స్పందిస్తూ పేదరికం కారణంగా ఏ ఒక్కరు చదువు ఆగకూడదు, నేను నిన్ను చదివిస్తాను, చక్కగా చదువుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలి అని తక్షణం రూ.20 వేల చెక్కు అంద చేశారు. చదువుకు అవసరమైన ఫీజులు తాను భరిస్తానని హామీ ఇచ్చారు. తన ఆశయానికి అండగా నిలిచిన మంత్రి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలిపింది.


విద్యార్థులకు కిట్స్ అందజేస్తున్న నాయకులు

విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం
ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, మాజీ ఎంపిపి నెక్కంటి శ్రీరామ్జీ, మండల టిడిపి అధ్యక్షులు బలవ రెడ్డిసత్తిబాబు అన్నారు. గురువారం స్థానిక దేవి సెంటర్ మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ఛైర్మన్ వెన్నేటి రాజు, అధ్యక్షతన జరిగిన విద్యామిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం 45 మంది విద్యార్థులకు కిట్లు అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని, భవిత కేంద్రంలో వికలాంగులకు అందిస్తున్న విద్యా బోధన పరిశీలించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు జిత్తుగ రాంప్రసాద్ కూటమి నాయకులు, పాఠశాల హెచ్ఎం శీలం సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొబ్బరి ధర పెరగడంపై రైతుల హర్షం

ప్రజాశక్తి - మామిడికుదురు

చరిత్రలో తొలిసారిగా రికార్డు సాయి లో కొబ్బరి ధర పెరగడంతో జిల్లా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యం అంటే ఇదేనేమో 'కొబ్బరి తోటలు వల్ల ఆదాయం లేదు దండగ ని' కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం కొబ్బరి తోటలు ధ్వంసం చేసి లే ఔట్లు గా మార్చి రూ.కోట్లు గడించవచ్చని ఆశించి కామధేనువు లాంటి కల్పవృక్షాన్ని ధ్వంసం చేశారు ప్రస్తుతం లే ఔట్లు, చెరువులు పరిస్థితులు బాగోక పోవడం, కొబ్బరి ధరలు అన్యూహ్యంగా గా పెరగడంతో చర్చ నియాంశముగా మారింది మారింది

కోనసీమ కొబ్బరికి చరిత్రలో తొలిసారి డిమాండ్

ఇతర రాష్ట్రాలలో దిగుబడి తగ్గడంతో జాతీయ మార్కెట్లో కోనసీమ కొబ్బరికి డిమాండ్ పెరిగింది. కొబ్బరి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. ఈ ధరలు రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుండడంతో కొబ్బరి రైతులలో ఆనందం వ్యక్తం అవుతుంది. వెయ్యి కొబ్బరికాయల ధర ఏకంగా రూ.22 వేలకు పెరిగింది ఈ ఏడాది అంచనా మించి తమిళనాడు, కర్నాటక, కేరళ తదితర దక్షిణాది రాష్ట్రాల్లో కొబ్బరికాయల దిగుబడి భారీగా తగ్గిపోయింది దీంతో కోనసీమ కొబ్బరి రైతులకు కలిసి వచ్చింది లంక గ్రామాలలో పెద్ద రాశులు రూ.23 వేల ధర పలుకుతుందని రైతుల తెలిపారు

ఎపిలో ఉభయ గోదావరి జిల్లాల కొబ్బరి సాగుకు అగ్రస్థానం

ఎపిలో ఉభయ గోదావరి జిల్లాల్లో 1.8లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగవుతుండగా ఒక్క కోనసీమ జిల్లాలోనే 1.10 పదిలక్షల ఎకరాలలో కొబ్బరి సాగవుతోంది. గత ఏడాది నుంచి కొబ్బరి ధర పదవేలకు తగ్గలేదు కురిడీ ధరలు ఇలానే స్థిరంగా కొనసాగుతున్నాయి. గత ఏడాది మే నెలలో వెయ్యి కాయలు రూ.12వేలు ధర పలకగా ఈ ఏడాది మే చివరి వారంలో రూ.16 వేలకు చేరింది జూన్ మొదటి వారంలో రూ.17,500 నుంచి రూ.18,500 వరకు ధర పెరిగింది ఈ ధరలు ఇలా పెరుగుతూ చివరి వారం కి రూ.22వేలు ధర పలికింది. రానున్న రోజుల్లో వరుస పండుగలతో కొబ్బరి ధర మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు అంటున్నారు గత ఏడాది నుంచి రైతుల వద్ద వ్యాపారుల వద్ద కొబ్బరి నిల్వ లు ఉండటం లేదు వచ్చిన పంట వచ్చినట్లే అమ్ముడు పోతుంది కొబ్బరి ధరలు ఆశాజనకం గా ఉండటంతో ఎగుమతులు ఊపందుకున్నాయి ఆంధ్రప్రదేశ్ నుంచి హర్యానా, బీహార్, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రకు పచ్చి కాయలు ఎగుమతి అవుతుంది

ఎగుమతులకు సిద్ధంగా ఉన్న కొబ్బరి కాయలు

నేరాలు ఘోరాలు

పోక్సో కేసులో 15 ఏళ్ల జైలు

ప్రజాశక్తి - అయినవిల్లి

సిరిపల్లి గ్రామానికి చెందిన మైనర్ వికలాంగ బాలికను మోసం చేసిన కేసులో నిందితుడికి కాకినాడ పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.శ్రీదేవి 15 ఏళ్ల జైలు, రూ.11,000 జరిమానా విధించినట్టు సిఐ ఆర్.భీమరాజు తెలిపారు. వివరాలు ఇవి.. అయినవిల్లి మండలం తొత్తరమూడి గ్రామానికి చెందిన వసపర్ల సురేష్‌బాబు అమలాపురం ఎస్‌ఎస్‌ఎస్ కాలేజీలో ఇంటర్ చదువుతున్న మైనర్ బాలికకు మాయ మాటలతో మోసగించి పెళ్లి చేసుకుంటానని నమ్మించారు. బాలికపై నాలుగు సార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని. దీనిపై బాధితురాలు ఆమె కుటుంబ సభ్యులు అయినవిల్లి పోలీస్‌స్టేషన్‌లో 2018 జూలై 8న ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ షేక్ జానీ బాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఏడేళ్లుగా కేసు విచారణ సాగగా గురువారం కాకినాడ పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.శ్రీదేవి నిందితునికి 15 సంవత్సరాలు జైలు శిక్ష రూ.11వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

తల్లీ కుమార్తె అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - చాగల్లు

మండలం నెలటూరుకు చెందిన జాలం రజిత, రెండేళ్ల వయస్సు ఉన్న కుమార్తె గత నెల 26వ తేదీ నుండి కనబడునట్లు వారి ఆచూకీ కోసం ఆమె భర్త అయినా ప్రసాద్ మరియు ఆమె బంధువులు ఎంత వెతికినా ఆచూకీ లభించినట్లు సదర విషయమై గురువారం చాగల్లు పోలీస్ స్టేషన్‌లో ఆమె భర్త ప్రసాద్ ఫిర్యాదు చేయగా చాగల్లు హెచ్‌కె చింతా రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పలు చోట్ల సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి - యంత్రాంగం

సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా గురువారం కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, చేసిన అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, టిడిపి శ్రేణులు ప్రజలకు వివరించారు.

అమలాపురం: పట్టణ మున్సిపాలిటీ పరిధిలో 26వ వార్డు 27వ వార్డు పరిధిలో ఉన్నటువంటి 29,30,31వ బూత్‌ల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు పెచ్చేటి బాబు, అమలాపురం టిడిపి పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్; పట్టణ ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రామకృష్ణ 29వ బూత్ కన్వీనర్ భాస్కర రవితేజ 30వ బూత్ కన్వీనర్ కొప్పుల బాబి 31వ బూత్ కన్వీనర్ ఆకుమర్తి రాజు తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం :** మండల పరిధి లక్ష్మీ పోలవరం గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలుపరిచిన హామీలు, సంక్షేమ గురించి వివరించారు. ఆయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. **కాట్రేనికోన:** సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో, పల్లంకూరు పంచాయతీ పరిధిలోని మెయిన్ ప్రాంతంలో ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, పిఎస్ఎన్.రాజు, దాట్ల పవన్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ ఛైర్మన్ వాసంశెట్టి రాజేశ్వరరావు, విత్తనాల బుజ్జి, కముజు లక్ష్మీరమణారావు, సత్తాల ప్రసాద్, సుంకర బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


అమలాపురంలో పాల్గొన్న టిడిపి నాయకులు

లక్ష్మీపోలవరంలో పాల్గొన్న ఎంఎల్ఎ సత్యానందరావు

కాట్రేనికోనలో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎంఎల్ఎ దాట్ల

6న రజక ఆకాంక్ష సభ

ప్రజాశక్తి -మామిడికుదురు

రాజమహేంద్రవరంలో శ్రీ వెంకటేశ్వర ఆనం కళాక్షేత్రంలో ఈ నెల 6న నిర్వహించనున్న రజక ఆకాంక్ష సభను విజయవంతం చేయాలని మండల రజక సమావేశం గురువారం పిలుపుపిచ్చింది. ఎపి రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అధ్యక్షతన జరిగే సభలో రాష్ట్ర, కేంద్ర మంత్రులతో పాటు ఎంపీలు, ఎంఎల్ఎలు తదితరులు పాల్గొనే రజక సభకు రజక సోదరులు విచ్చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పసుపులేటి మహాలక్ష్మి రావు, మండల అధ్యక్షులు కోటిపల్లి సాయిబాబు, కార్యదర్శి గుడిమెల్లంక కాశీ, పసుపులేటి ధర్మయ్య,కాట్రేనిపాడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఉచ్చిలి గ్రామంలోని ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న కారణంగా అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట్ రామన్ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. గురువారం ఆయన గ్రామంలోని చేతి పంపులు, లింక్ రోడ్లను పరిశీలించారు. గ్రామంలో శానిటేషన్ పనులు తక్షణమే చేపట్టాలని గ్రామ సర్పంచ్‌ను ఆదేశించారు.

CHANGE OF NAME

My Spouse/ Wife's previous name is **BUKKA REVATHI.** We obtained divorce **on 17-08-2017** in F.C.O.P. No. 26 of 2017 from the Hon'ble Family Court - cum - IX Addl. District Court, Rajamahendravaram. I Married **Sujatha Peetani on 15-12-2018 at night 03-53 hrs.,** since then she is being called as Bukka Sujatha and she is my legally wedded wife.

BUKKA BHANU RAMA SATHISH
Cell: 9542127447

సార్వత్రిక సమ్మె విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం పలు పరిశ్రమల యాజమాన్యాలకు సమ్మె నోటీస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చిన్నా చితకా పరిశ్రమలకు ఎటువంటి రాయితీలు ఇవ్వకుండా బడా కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో పలు పరిశ్రమలు మూతపడ్డాయన్నారు రీజెన్సీ పరిశ్రమ తెరవడానికి యాజమాన్యం ముందుకు వచ్చిన పుదుచ్చేరి ప్రభుత్వం సహకరించకపోవడం దారుణమన్నారు. ఈ సమ్మెకు ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, భవన నిర్మాణ కార్మికులు, పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులు, ఆటో కార్మికులు మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి శ్రీనివాసరావు, దాసరి రాజు, కె.మధుబాబు, కె.రమణ, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి - గండేపల్లి

మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోగలుతామని ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఆదిత్య యూనివర్సిటీ ప్రెస్ రిలేషన్ అధికారి తోటకూర గంగాధర్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్‌రెడ్డి, వైస్ ఛాన్సలర్. ప్రో.ఎంబి.శ్రీనివాస్, ప్రో. వైస్ ఛాన్సలర్స్ డా.ఎస్.రమాశ్రీ, ఆదిరెడ్డి రమేష్, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, ఆదిత్య విద్యాసంస్థల కన్స్ట్రక్షన్ డైరెక్టర్ మేడపాటి భాస్కరచంద్రారెడ్డి, గ్రంథాలయ విభాగాధిపతి కె.అశోక్ కుమార్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పున్నం నాగేశ్వరావులు గంగాధర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు అల్లూరి జయంతి

ప్రజాశక్తి - పెద్దాపురం

చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని నిర్వహిస్తున్నట్లు సంఘ కార్యదర్శి రొంగల అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అందరికీ బహుమతులు అందజేస్తామన్నారు.

విక్రయాల పెంపుదలకు చర్యలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మహిళా మార్టులలో విక్రయాల పెంపుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు సెర్ఫ్ అసిస్టెంట్ డైరెక్టర్ మహిత అన్నారు. గురువారం మండలంలోని కోరంగిలో మహిళ మార్ట్‌ను ఆమె సందర్శించారు. రోజువారి అమ్మకాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో తాళ్లరేవు, యు. కొత్తపల్లి, కిర్లంపూడి, తొండంగిలలో ఉన్న మహిళా మార్ట్‌ల పనితీరు, ప్రగతి పరిశీలించడానికి పర్యటనలు చేస్తున్నట్లు తెలిపారు.


అవగాహన కల్పిస్తున్న జిల్లా టిబి అధికారి, వైద్య సిబ్బంది

క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

తొండవరం సచివాలయ పరిధిలో సర్పంచ్ పేరాబత్తుల రామలింగరాజు(దొరబాబు) ఆధ్వర్యంలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం ఆ వ్యాధిపై అవగాహన కల్పించారు. జిల్లా టిబి వైద్యాధికారి డాక్టర్ రామాంజనేయులు సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేసి కళ్ళె పరీక్షకు నమూనాలు సేకరించారు. క్షయ నిర్మూలనకు కషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ డి.చక్రధర్, పిహెచ్ఎన్ భూలక్ష్మి, ఎంపిహెచ్ఎ జెవిఎస్ఆర్.ప్రసాద్, ఎఎన్ఎం జిఆర్.కుమారి, ఎంఎల్‌హెచ్ పి.సుభాషిణి, ఆశా వర్కర్ రాజేశ్వరి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన వక్ఫ్ సవరణ చట్టంలో అనేక లోపాలు ఉన్నాయని కనుక వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు ఇచ్చింది. ఈ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కలెక్టర్ లకు మెమొరాండంలు అందజేశారు. అందులో భాగంగా గురువారం జిల్లా కలక్టర్ కార్యలయంలో డిఆర్ఒకు మండపేట ముస్లిం జెఎసి కూడా వినతి పత్ర ఇవ్వడం జరిగిందని జేఏసీ కన్వీనర్ ఇబ్రాహీం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టంలో అనేక లోపాభూయిష్టమైన అంశాలున్నాయని కనుక వక్ఫ్ సవరణ చట్టాన్ని పరిశీలించవలసినదిగా వినతి పత్రంలో కలెక్టర్‌ని కోరామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి కో-కన్వీనర్స్ మౌలానా, అర్షి జెఎసి సభ్యులు ఎండి అల్తాఫ్, షేక్ ఇబ్రాహీం, మౌలాలి,రహీం తదితరులు పాల్గొన్నారు.

భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌పై విచారణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

తన తల్లి పేరు మీద ఉన్న భూమిని మరో మహిళ అక్రమంగా వేరే వారికి రిజిస్ట్రేషన్ చేశారని రాజమహేంద్రవరానికి చెందిన రిటైర్డ్ జైలర్ ఎం.బోగేశ్వరరావు ఫిర్యాదు మేరకు గురువారం పోలీసులు విచారణ చేపట్టారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజమహేంద్రవరంలోని పిడింగొయ్యలో తన తల్లి విజయలక్ష్మి పేరిట 13 సెంట్లు 99 గజాల భూమి ఉంది. అయితే ఆ భూమిని పెద్దాపురానికికు చెందిన గంధం గంగాభవాని అనే మహిళ గత నెల 18న ముమ్మిడివరం సబ్ రిజిస్టర్ ఆఫీసులో వేరే వాళ్ళకి రిజిస్ట్రేషన్ చేయించిందని భోగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్ఐ జ్వాల సాగర్ కేసు నమోదు చేసి గురువారం ముమ్మిడివరం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్, సిబ్బందిని, లేఖరిని విచారించారు.

మండలంలో ప్రయివేటు పాఠశాలల బంద్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘాల ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని గ్రామాలలో ప్రయివేటు పాఠశాలలు గురువారం బంద్ ప్రకటించారు. విద్యా హక్కు చట్టం 12 1 (సి) క్రింద అడ్మిషన్ పొందిన విద్యార్థులకు 3 సంవత్సరాల ఫీజు బకాయిలు ప్రభుత్వం చెల్లించలేదు. ఈ నేపథ్యంలో విద్యార్థి తల్లితండ్రులు, పాఠశాలలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. వీటి అడ్మిషన్ ప్రక్రియపై స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో ప్రభుత్వం ప్రకటించిన ఫీజులు పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి ఆమోదయోగ్యంగా లేకపోవడంతో ప్రయివేటు పాఠశాలలు వ్యయప్రయాసలతో ఇబ్బందులు పడుతున్న దస్త్వాపై సమస్యలను ప్రయివేటు పాఠశాలల సంఘాలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన స్పందన రాలేదు. దీంతో రాష్ట్ర సంఘాల పిలుపుమేరకు మండలంలోని ప్రయివేట్ పాఠశాలన్ని బందు నిర్వహించినట్లు మండల ప్రయివేటు పాఠశాల సంఘం అధ్యక్షులు రమేష్ తెలిపారు.

కిక్ బాక్సింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆలమూరు

విశాఖపట్నంలో రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో మండలంలోని కొత్తూరు సెంటర్ వద్ద ఉన్న మదర్ థెరిసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి, బహుమతులు సాధించినట్లు సీనియర్ గ్రాండ్ మాస్టర్ టి అబ్బులు గురువారం తెలిపారు. సీనియర్ బాయ్స్ 66 కేజీల విభాగంలో జి.వీరబాబు, సీనియర్ గర్ల్స్ 45 కేజీల విభాగంలో తాతపూడి ఐశ్వర్యలు సిల్వర్ మెడల్స్, 42 కేజీల విభాగంలో గొల్లపల్లి చంద్రిక బ్రాంజ్ మెడల్ సాధించారన్నారు. విజేతలను సిఆర్‌సి అధ్యక్షులు తాడి నాగమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి వీర రాఘవరెడ్డి, మాజీ సిఆర్‌సి ప్రధాన కార్యదర్శి కర్రి అశోక్ రెడ్డి, మదర్ థెరిసా స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ వెంకటలక్ష్మి, సీనియర్ కోచ్ మెరుపే సత్య కాంత్ అభినందించి, అబ్బులు అందిస్తున్న ఉచిత శిక్షణ సేవలను కొనియాడారు.

స్వదేశానికి తీసుకురావాలని మహిళ వినతి

ప్రజాశక్తి - అమలాపురం

మస్కట్లో చిక్కుకున్న మహిళ తనను స్వదేశానికి తీసుకురావాలని విన్నవించింది. దీనిపై కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులు స్పందించారు. వివరాలు ఇవి.. అయినవిల్లి మండలం విలస గ్రామానికి చెందిన సవరపు రామలక్ష్మి మస్కట్లో చిక్కుకుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు తనను రక్షించి స్వదేశానికి తీసుకు రావాలంటూ విలపిస్తూ వీడియో వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేసింది. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఒక ఏజెంట్ ఈ ఏడాది మార్చి నెలలో ఉపాధి నిమిత్తం రామలక్ష్మిని మస్కట్ పంపాడు. అక్కడ ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఇంటి యజమానులు తిండి సక్రమంగా పెట్టకుండా చిత్రహింసలకు గురిచేస్తు న్నట్లు వాపోయింది. మస్కట్లో రామలక్ష్మి అక్కడి భారత రాయబార కార్యాలయం వద్దకు వెళ్లినా ఎవరూ స్పందించలేదని, అధికారులు ప్రజా ప్రతినిధులు తనను రక్షించి స్వదేశానికి తీసురావాలని వేడుకుంది. దీనిపై పోలీసుల కు ఫిర్యాదు చేసినట్లు ఆమె కుమారుడు సతీష్ తెలిపాడు. ఈ అంశంపై కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులు తక్షణమే స్పందించి భారత రాయబారం కార్యాలయం నుంచి రెండు రోజులలో ఇండి యాకు తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేసినట్లు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి డిఆర్ఒ బిఎల్ఎన్ రాజకుమారి గురువారం వెల్లడించారు.

డెంగీపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రతి ఒక్కరూ డెంగ్యూ వ్యాధిపై అప్రమత్తంగా ఉండటం ద్వారా వ్యాధిని నివారించవచ్చునని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సిబ్బంది పేర్కొంది. సోమిదేవర పాలెం ఆరోగ్య ఉప కేంద్రం వద్ద గురువారం డెంగీ వ్యతిరేక మాసోత్సవ అవగాహనా ర్యాలీనుద్దేశించి మాట్లాడుతూ పతి ఒక్కరూ పరిసరాలను పరిశీలన, శుభ్రంగా ఉంచుకోవడం, మూతలు ఉండే విధంగా చూడాలనే మూడు పద్ధతుల పై అవగాహన, అప్రమత్తత కలిగి ఉండటం అవసరమన్నారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తకు ఛైర్‌పర్సన్ పరామర్శ

ప్రజాశక్తి - మండపేట

రోడ్డు ప్రమాదానికి గురై మండపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైసిపి కార్యకర్త దార్ల అబ్రహం ను మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి గురువారం పరామర్శించారు. స్థానిక సాయి ఆర్థో హాస్పిటల్‌లో ఆయనను పరామర్శించి ,ఘటనకు సంబంధించిన కారణాలనుఅడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ ను కోరారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శలో కౌన్సిలర్ మందపల్లి రవికుమార్, వైసిపి నాయకులు ఎర్రగుంట అయ్యప్ప, దుగ్గిరాల చిన్న, పందిరి బాబి తదితరులు ఉన్నారు.

కె.గంగవరంలో కౌలు రైతుల సదస్సు

ప్రజాశక్తి - రామచంద్రపురం

అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కె.గంగవరం మండలం లో చిన్న, సన్నకారు, కౌలు రైతుల సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సదస్సులో మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో చిన్న, సన్న, కౌలు రైతులు పాల్గొన్నారు. సదస్సు ద్వారా కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తతంగా చర్చ జరిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వి.చిట్టిబాబు, అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ మాట్లాడుతూ చిన్న, సన్నకారు, కౌలు రైతులు తీవ్రంగా సంక్షోభంలో ఉన్నారన్నారు. సదస్సులో కౌలు రైతుల కోసం తీసుకోవాల్సిన చర్యలపై తీర్మానాలు ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో గంగవరం రైతు కూలీ సంఘం నాయకులు జనిపల్లి ప్రసాద్, చెల్లే లక్ష్మి, ఇళ్ళ సత్య నారాయణ, ఖండవల్లి శ్రీనివాస్, పి.నరసింహమూర్తి పి.సుబ్బారావు, ఉండ్రు కార్తీక్, అనుసూరి సత్య నారాయణ తదితరుల పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉమాలక్ష్మి

సమాజాభివృద్ధికి మహిళలు కృషి చేయాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సమాజాభివృద్ధికి మహిళలు కృషి చేయాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారిని బి.ఉమాలక్ష్మి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలు నందు గురువారం ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బెంగళూరు వారి సహకారంతో కార్లిమ్యాట్ సిస్టర్స్ ఆఫ్ థిరిసా (అమలాపురం), పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ (ముమ్మిడివరం) సంయుక్త ఆధ్వర్యంలో సమాజాభివృద్ధిలో మహిళల పాత్రపై కన్నిడి వెంకటేశ్వర అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసినహాజరైన ఉమాలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు రాజ్యాంగం పురుషులతో పాటు స్త్రీలకు సమాన పనికి సమాన వేతనం తో పాటు, మెటర్నిటీ హక్కులు, గృహ హింస, లైంగిక వేధింపుల నుంచి నిరోధాలు, ఆస్తి, వారసత్వ హక్కులు కల్పించిందని వివరించారు. వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి మహిళలు పర్యావరణ పరిరక్షణకు కషి చేయాలని సూచించారు. ఎపి, తెలంగాణ రాష్ట్రాల ఐఎస్ఐ కో-ఆర్డినేటర్ జి. కరుణారావు మాట్లాడుతూ మహిళలకు 33 శాతం ఉన్న రాజకీయ రిజర్వేషన్లను అందిపుచ్చుకుని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల సభ్యులు, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

సిఐ వాహనంలో ఆసుపత్రికి తరలింపు

ప్రజాశక్తి - మండపేట

ఇప్పనపాడులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వృద్ధురాలు గాయపడింది. ఆటోలు, అంబులెన్స్ రాకపోవడంతో అక్కడే వేచి ఉన్నారు. ఈ క్రమంలో ఇప్పన పాడు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి మండపేట విచ్చేస్తున్న మండపేట రూరల్ సిఐ పి.దొర రాజు అక్కడ జనాన్ని చూసి తన వాహనాన్ని నిలిపి వాకబు చేశారు. అక్కడ గాయపడి ఉన్నమహిళను సిఐ వాహనం లో ఎక్కించుకుని మండపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. స్థానికులు తెలిపిన వివరాలి ఇవి.. మండపేట రావుల పేట కు చెందిన గరగ సత్యవతి వైజాగ్ నుండి రైలు లో ద్వారపూడి వచ్చారు. ఆమె మనువడు తరుణ్ ఆమె ను మోటర్ సైకిల్ పై మండపేట తీసుకొని వస్తుండగా దారి మధ్యలో ఇప్పన పాడు నవీన రైస్ మిల్లు ఎదురుగా వచ్చేసరికి మోటర్ సైకిల్ అదుపు తప్పి సత్యవతి రోడ్ పై పడింది. తలకు గాయం అయింది. స్థానికులు అక్కడికి చేరుకొని అంబులెన్స్ కు కాల్ చేశారు. ఈ లోపులో ఏదైనా ఆటో వస్తె అందులో తరలించేందుకు ఎదురు చూస్తున్నారు. ఎంత సేపటి వాహనాలు రాకపోవడం తో ఆందోళన చెందారు. అదే సమయంలో రూరల్ స్టేషన్ లో పని ముగించుకొని మండపేట తన కార్యాలయం కు వెళుతున్న రూరల్ సిఐ దొర రాజు తన వాహనాన్ని నిలిపి ఆమె ను ఎక్కించుకొని మండపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

CHANGE OF NAME

I, **MOHAMMED FAYAZ (New Name), S/o. MOHAMMAD FAZALULLA SHAH,** Resident of D.No.4-7-6, Mazeed Khan Street, Ram Nagar, Pati Meeda, Nidadavole, Nidadavole Mandal, E.G.Dt., I have changed my name from **MOHMMED FAYAJ, (Old Name), S/o. FAJULLASHA MOHMMED,** To **MOHAMMED FAYAZ (New Name), S/o. MOHAMMAD FAZALULLA SHAH** for all practical purposes.

PASSPORT LOST

Iam having **Original Passport** bearing **No. H 3595078** issued by the Passport Office at Visakhapatnam **on 20-04-2009.** It is valid till on 19-04-2019 on **01-07-2025 at 10.30 AM** while I was proceeding towards Devichowk Centre, Rajamahendravaram from my house D.No. 17-1-21/A, Seethampeta, Rajahmundry by my motor cycle by putting my Original Passport on the back side of the pant pocket, when I reached Devi chowk, Rajahmundry I found missing my Passport. Inspite of my best efforts I could not traced my Original Passport. If anybody found please intimate the same immediately.

BUKKA BHANU RAMA SATHISH
Cell: 9542127447

మహారాజశ్రీ 3వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
O.S. No. 40/2024

Between:
దాట్ల సత్యనారాయణరాజు -వాది
మరియు
తటవర్తి సుబ్బలక్ష్మి & Others -ప్రతివాదులు

To:
4వ ప్రతివాది: నాగం మంజు భార్గవి, W/o. సుదర్శన గోపాల్, డో.నెం. 4-4-18, కొల్లువారి వీధి, రామకృష్ణరావుపేట, కాకినాడ.
5వ ప్రతివాది: పాట్నీడి సూర్యకుమారి, W/o. రఘవీర్, డో.నెం. 4-4-18, కొల్లువారి వీధి, రామకృష్ణరావుపేట, కాకినాడ.

పై దావాలో 4, 5 ప్రతివాదులైన మీ హాజరు నిమిత్తము ది. 23-7-2025వ తేదీన వాయిదా అయివున్నది. కావున 4, 5 ప్రతివాదులైన మీరు పై కోర్టు ఎదుట **ది. 23-7-2025వ తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను.

(By Court Order)
నృసింహదేవర విశ్వనాథం
ఎ.అప్పారావు
డి.ఎస్.సుధాకర్
కాకినాడ **టి.దుర్గబాబు,** అడ్వకేట్స్
ది.04-7-2025 కాకినాడ
సెల్: 9505411444

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. 1953/2022 in
ASSR No. 1364/2024

Between:
Association for Promoting Spiritual & Socio Economic Activities ***...Petitioner***
AND
Penumatsa Durga Prasad Raju, S/o. Satyanarayana Raju, Hindu, aged 63 years, Business, D.No. 26-1-12, Tanuku, W.G.Dist. ***...Respondent***

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 11-7-2025 సం||రం తేదీ ఉదయం 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ అక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి**
02-7-2025 అడ్వకేట్స్, రాజమండ్రి

డిగ్రీ సర్టిఫికేట్ పడిపోయినది

డా|| బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం, తొత్తరమూడి గ్రామానికి చెందిన కడలి వివేక్, తండ్రి: సత్యమూర్తి, డిగ్రీ బికాం సర్టిఫికేట్ పోయినది. నేను ది.25-06-2025 న అయినవిల్లి నుండి అమలాపురం బస్సులో వెళుతుండగా డిగ్రీ బికాం ఒరిజినల్ సర్టిఫికెట్లు కవరుతో మార్గం మధ్యలో పడిపోయినది. ఎంత వెతికిన దొరకలేదు. నా అల్ టికెట్ నెం. 116128103055 ఎవరికైనా దొరికిన యెడలా కింది అడ్రస్‌కు తెచ్చి ఇవ్వగలరు.

కడలి వివేక్, తండ్రి: సత్యమూర్తి
డో.నెం.6-32, తొత్తరమూడి గ్రామం
అయినవిల్లి మండలం, పిన్: 533211
సెల్: 7780499220

దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం, చక్రద్వారబంధం గ్రామానికి చెందిన సోడసాని పోలారత్నం W/O. రామ దుర్గారావు, వీరి కుమారుడు సోడసాని జానకి రామారావు, డోర్ నెంబర్: 2-64 కు చెందిన సదరు జిల్లా కోరుకొండ మండలం కణుపూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 293లో 5.45 1/2 ఎకరాలు పొలానికి సంబంధించిన దస్తావేజు నెంబరు: 1941/2004 ఒరిజినల్ దస్తావేజులు మా ఇంటి నుంచి రాజానగరం వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియపరచగలరు.

సోడసాని జానకి రామారావు
చక్రద్వారబంధం, రాజానగరం మండలం
సెల్: 9948026769

పోయినవి

మా క్లయింటు తూ||గో||జిల్లా, బిక్కవోలు మండలం, తొస్సిపూడి గ్రామ కాపురస్తులు **తేతలి వెంకటరెడ్డి గారి కుమార్డు జగ్గిరెడ్డి గారు** మాకిచ్చిన సంజాయిషీపై ఇందుమూలముగా తెలియజేయునది.

మా క్లయింటు తాలూకు తొస్సిపూడి గ్రామంలో గల **శ్రీ వెంకటేశ్వరా పౌల్ట్రీస్** నిర్మాణమునకు సంబంధించి 1970వ సం||లో గ్రామపంచాయతీ తొస్సిపూడి వారు ఇచ్చిన పర్మిషను మరియు సదరు పౌల్ట్రీ నెలకొల్పుటకు ఎట్టి అభ్యంతరము లేదని గ్రామ ప్రజలు ఇచ్చిన వినతి పత్రములు ఈ రెండునూ ది. **29-6-2025వ తేదీన** నేను తొస్సిపూడి నుండి రామచంద్రపురం లామినేషన్ నిమిత్తం వెళ్ళుచుండగా రామచంద్రపురంలో పడిపోయినవి. ఎంత వెతికినను దొరకలేదు. కాబట్టి ఎవరికైన లభించిన ఎడల మా క్లయింటునకు గాని, ఈక్రింది నా అడ్రసుకు గాని అందజేయవలెను. తగిన పారితోషికము ఇవ్వబడును.

ఎస్.వి.వి.సత్యనారాయణరెడ్డి
అడ్వకేట్ & నోటరీ
అనపర్తి, సెల్: 9849621028

ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), తాడేపల్లిగూడెం వారి కోర్టులో
E.P.No. 2/2024 in O.S.No. 173/2015

మధ్య:
గుల్లిపల్లి ఉదయ భాస్కర్ **...పిటీషనరు/డి. హెచ్. ఆర్.**
Vs
కాకర్ల గంగరాజు **...రెస్పాండెంట్/జె.డి. ఆర్.**

J.D.R : కాకర్ల గంగరాజు, S/o. సత్యనారాయణ, వయస్సు 55 సం||లు, వ్యవసాయం, అచ్చెన్నపాలెం గ్రామం, నల్లజర్ల మండలం, తూర్పు గోదావరి జిల్లా - 534111.

D.H.R. తరపు జారీ చేసిన పత్రికా ప్రకటన
కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం U/O 5 రూల్ 20 C.P.C. ప్రకారం

పై నెంబరు E.P. లో డి.హెచ్.ఆర్./పిటీషనరు పలుమార్లు జె.డి.ఆర్./రెస్పాండెంట్‌కు నోటీసులు పంపినా ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోనందున శ్రీ కోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా అమలు నిమిత్తం ఉత్తర్వులు జారీ చేసినారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 15-07-2025వ సం||రం తేదీన ఉదయం గం. 10-30 ని||లకు** స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి సమాధానం తెల్పవలెను. లేని యెడల మీ పై పరోక్షముగా తీర్మానం చేయుదురు అని యిందుమూలంగా తెలియజేయడమైనది.

శిరిగినీడి విజయకృష్ణ
అడ్వకేట్ అండ్ నోటరీ, మాజీ ఏపీపీ
తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం
తేది. 02-07-2025 సెల్: 94401 11251